తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
5 జూలై 2025
పేజీలు : 08





# అక్రమ సెల్లార్ల నిర్మాణాల జోరు

## నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ పనులు

- అధికారుల అండతో యథేచ్ఛ నిర్మాణాలు
- జిలేటిన్ స్టిక్స్‌తో శబ్ద కాలుష్యం
- ప్రజల నుంచి విమర్శలు, ఫిర్యాదులు
- అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు
- గతంలో ప్రమాదాలు, కార్మికుల మరణాలు

**రాజేంద్రనగర్,జూలై 4(జనం సాక్షి) :**
గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నిబంధ నలకు విరుద్ధంగా సెల్లార్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని నిబంధనలకు తూట్లు పొడుస్తూ అల్కాపూర్, పంచవటి, పుప్పాలగూడ, వినాయక్ నగర్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, డాలర్ హిల్స్, లక్ష్మీ నగర్ కాలనీలలో సుమారు 20 పైనే భారీ సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.

ప్రజా ప్రతినిధుల పాలన ముగిశాక ఇక అధికారుల పాలన ఉండడంతో కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో యథేచ్ఛగా అనుమతులు లేని అక్రమ సెల్లార్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలకు అంతే లేకుండాపోయింది. రానున్న మూడు నెలలు వర్షాకాలంలో సెల్లార్ల పనులు చేపట్టవద్దని నిబంధ నలు ఉన్నా కూడా పర్మిషన్ లేని అక్రమ సెల్లార్ల పనులు జిలేటిన్ స్టిక్స్, జెసిబి లతో ఉదయం సాయంత్రం వరకు విపరీతమైన శబ్ద కాలుష్యంతో శరవేగంగా జరుగుతుండడం కొసమెరుపు. పలు సెల్లార్ల తవ్వకాల్లో జిలేటిన్ స్టిక్స్ పెట్టి పేల్చడం వలన పెద్ద పెద్ద రాళ్లు చుట్టుపక్కల ఇళ్ళలో పడ్డ సందర్భాలు ఉన్నాయి. సెల్లార్ల నిర్వాహకులు మున్సిపాలిటీలోని అవుట్ సోర్సింగ్, ప్రైవేటు వ్యక్తుల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు అధికారులకు మూట చెప్పి తమ పనులు నిశ్శబ్దంగా కానీ చేస్తున్నారని మున్సిపాలిటీలో స్థానిక ప్రజలు, వివిధ పార్టీ నాయకుల నుంచి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనల ప్రకారం సెల్లార్లు నిర్మించాలంటే మైనింగ్, రెవెన్యూ, ఏహెచ్ గ్రౌండ్ వాటర్, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో పాటు, టౌన్ ప్లానింగ్ అధికారులు ధ్రువీకరించిన అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది, కానీ మణికొండ మున్సిపాలిటీలో అధికారుల ధన దాహానికి ఇష్టారాజ్యం గా నిబంధనకు విరుద్ధంగా సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రమాదం జరగకముందు కార్మికుల ప్రాణాలు బలి కాకుండా నిబంధనల ప్రకారం సెల్లార్ల నిర్మాణా పనులు నిలిపివేయాలని మున్సిపాలిటీ ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. మున్సిపాలిటీలో 300 గజాల స్థలాలలో కూడా నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ లలో యథేచ్చగా సెల్లార్ నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారుల కంటి తుడుపు చర్యల వల్ల కొన్ని వందల సంఖ్యలో తక్కువ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారుల నిఘా లోపం, అవినీతి, పర్యవేక్షణ లేమి కారణంగా అక్రమ సెల్లార్ల నిర్మాణాలు పెట్రేగిపోతున్నాయి. గతంలో కూడా మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్, పుప్పాలగూడ భారీ సెల్లార్ నిర్మాణాలలో 6 మంది కూలీలు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరగక ముందు బ్రతుకుతెరువు కోసం వలస కార్మికుల ప్రాణాలు బలి అవకుండా నిబంధనల ప్రకారం సెల్లార్ల నిర్మాణా పనులు నిలిపివేయాలని మున్సిపాలిటీ ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి.

### అక్రమ పనులపై చర్యలు : కమిషనర్ డి. ప్రదీప్ కుమార్

వర్షాకాల ప్రభావంతో నిబంధనలు అతిక్రమించి సెల్లార్ల నిర్మాణ పనులు చేస్తున్న వాటిని గుర్తించి నోటీసులు జారీ చేస్తామని, సెల్లార్ల పర్మిషన్ లేకుండా జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేస్తమని అవసరమైతే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు.



### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ

## సమరభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**రాజేంద్రనగర్,జూలై4(జనం సాక్షి) :** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ కార్యక్రమం కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మణికొండ మున్సిపాలిటీలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



## వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**తాండూరు జులై 4(జనంసాక్షి) :** పలు వ్యాధుల పట్ల ప్రజలకు డాక్టర్ అక్షయ్ కుమార్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని సాయిపూర్ సబ్ సెంటర్లో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అక్షయ్ కుమార్ మాట్లాడుతూ రక్తపోటు, హెచ్ఐవి, ఓల్డ్ టీబీ, మధుమేహం, ఆల్కహాల్, దూమపానం, డయాలసిస్, క్యాన్సర్,60 సంవత్సరాలు పైబడిన వంటి తదితర వ్యాధుల గురించి అవగాహనా కల్పించారు.ఈ వ్యాధులలో టీబీ లక్షణాలున్న ఉన్నవారికి కళ్ళ పరీక్షా చెయించటం, ఎక్రే కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం.వ్యాధి నిర్ధారణ జరిగితే 6 నెలల వరకు ఉచిత మందులు మరియు నెలకు పోషణ కొరకు1000 రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎఎన్ యం.ఎస్ సుధా, స్వప్న, మల్లమ్మ అంగన్వాడీ టీచర్ నవీన, ఆశ కార్యకర్తలు అనిత, సావిత్రి, హేమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13 ఏండ్లు.. 3 జిల్లాలు..

# స్కై సేవా దృక్పథం



### 1400కుపైగా నిరంతర కార్యక్రమాలు

- ఆర్థిక పరిస్థితులు వెంటాడినా అభాగ్యులపై వీడని మమకారం
- అన్నదానాలు సహా అన్నివిధాలుగా ఫౌండేషన్ చేయూత
- ఆదర్శంగా నిలుస్తున్న ఫౌండర్ వై సంజీవ కుమార్

*కన్నవారిని, ఉన్నఊరిని వదిలి బతుకుదెరువు కోసం వెళ్తున్నామంటేనే అటువంటి వాళ్ల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆర్థికంగా అలాంట వారి స్థితిగతులను విశ్లేషించాల్సిన పనిలేదు. కానీ, ఈ జీవన పోరాటంలో కనీసం బతకడమే గగనంగా ఉన్న తరుణంలో నమ్మినవారు కూడా నట్టేట ముంచేస్తే ఇక ఊపిరాడని పరిస్థితులు! ఊహించని షాకులతో అల్లకల్లోలంగా.. అంతా శూన్యంగా కనిపించే దారులు..!! ఇలాంటి జీవన్మరణ పోరాట క్రమంలోనే ఓ కొత్త ఆలోచనకు బీజంపడింది. 'స్కై' అంత విశాల దృక్పథంతో సేవా తత్పరతకు శ్రీకారం చుట్టారు వై సంజీవ కుమార్. రోడ్డు మీద బతుకు నుంచి రోడ్డుపై దీనంగా బతుకీడుస్తున్నవారికోసం తానున్నానంటూ నడుంబిగించడం అభాగ్యుల పట్ల ఆయన ప్రేమా మమకారాలకు నిదర్శనం..! నేడు తన జన్మదినం సందర్భంగా ఆయన మనస్సులోంచి వచ్చిన మాటలివీ..*



**హైదరాబాద్, జూలై 04 (జనంసాక్షి) :** ఒకానొక సమయంలో ఆర్థికంగా, సామాజికంగా బాగా ఉన్నతంగా ఉన్న పరిస్థితుల్లో కొందరు మిత్రులు చేసిన మోసంతో రోడ్డున పడ్డా. ఆదరించే వారే కనిపించలేదు. నా అనుకునేవాళ్లు నా స్థితిని చూసి దూరమయ్యారు. తినడానికీ, ఉండడానికీ దిక్కుమొక్కు లేని దీనస్థితి. ఎంతోకొంత చదవూ సంధ్యా ఉన్న నాకే ఇలాంటి దుస్థితి వచ్చింది. మరి రోడ్ల మీద ఫుట్‌పాత్‌ల మీద బతికే అనాథలు, నిరాశ్రయుల పరిస్థితి ఏమిటనే ఆలోచన మొదలైంది. ఎప్పటికైనా ఆర్థికంగా నిలదొక్కుకున్నాక అనాథలు, అభాగ్యులకు ఎంతోకొంత సాయం అందించాలని నిర్ణయించుకున్నా. నిలదొక్కుకున్నాక ముందుగా అనుకున్న నిర్ణయం ప్రకారం స్కై ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించా. నిర్విరామంగా ఎన్నో విభిన్న సేవ కార్యక్రమాలను కొనసాగిస్తున్నాం. ఇప్పటివరకు 1400పైగా సేవ కార్యక్రమాలు నిర్వహించాం. రోడ్ల పక్కన జీవిస్తున్నవారికి ఆహారం, బట్టలు, ఔషధాలు నిత్యకృత్యంగా అందిస్తూ.. ముఖ్యమైన పండుగలను వాళ్ల మధ్యనే జరుపుతున్నాం. వారి కండ్లల్లోనూ ఆనందం చూస్తున్నాం. సీజన్లవారీగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలూ పలు అంశాలపై చేపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి, ఆట వస్తువులు, నోట్ పుస్తకాలూ, వివిధ స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేస్తున్నాం. పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు, మనిషి శ్వాస ఆ పచ్చని చెట్ల గాలి, అలాంటి చెట్లను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతియేటా హరితహారం కొనసాగిస్తున్నాం. ప్రతి ఎండాకాలంలో బట్టర్ మిల్క్, అంబలి పంపిణీతో పాటు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, ప్రభుత్వ పాఠశాలకు మెడికల్ కిట్స్ ఇస్తున్నాం. మహిళా దినోత్సవం, ఉపాధ్యాయుల దినోత్సవం, ఫోటోగ్రాఫర్స్ డే నిర్వహించి అవార్డులూ అందించి, ఘనంగా సత్కరిస్తున్నాం. కరోనా సమయంలో మొదటి లాక్‌డౌన్, రెండవ లాక్‌డౌన్ ఉన్నన్ని రోజులు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాం. మూగజీవాలకు సైతం ఆహారాన్ని పెట్టాం. అనారోగ్యంగా ఉండే మూగజీవాలను చేరదీసి వాటికి సపర్యలు చేశాం. ఇప్పటికీ చేస్తున్నాం. సమాజంలో సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు సూచనలను, సలహాలను పత్రికా ప్రకటనల ద్వారా చేరవేస్తూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాం.



### దేశంలోనే మొట్టమొదటిసారిగా 'స్కై'..

కరోనా వ్యాక్సిన్ వచ్చినప్పుడు ప్రతి ఒక్కరిదీ ఆధార్ కార్డు నెంబర్ ఎంటర్ చేసాక, మొబైల్‌కి ఓటీపీ వస్తేనే వ్యాక్సిన్ వేశారు. మరి రోడ్ల పక్కన ఉండే ఆనాథలు, నిరాశ్రయులకు ఆధార్ కార్డు, మొబైల్ ఉండదు మరి వీరికి వ్యాక్సిన్ వేయించడం ఎలా అనే ఆలోచనతో సంఘర్షణ మొదలైంది. ఈ ఆనాథలు, నిరాశ్రయులకు వ్యాక్సిన్ వేయించాలని అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక రకాలుగా విజ్ఞప్తులు చేస్తూ, అనేక మార్గాలలో సూచనలు, సలహాలు ఇస్తూ చివరికి విజయం సాధించాం. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆధార్ కార్డు, మొబైల్ లేకుండా వ్యాక్సిన్ వేయించిన మొట్టమొదటి సంస్థ స్కై ఫౌండేషన్ చరిత్రపుటల్లో నిలిచిపోయింది.

### కుటీర పరిశ్రమలు స్థాపించాలి : డాక్టర్ వై సంజీవకుమార్, స్కై ఫౌండేషన్ ఫౌండర్



ఆశ్రమం నిర్మించి చిన్నపెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి అనాథను చేరదీయాలి. వసతి కలిపించి ఆహారం, దుస్తులు, ఔషధాలు అందించాలి. కుటీర పరిశ్రమలు స్థాపించి వాళ్లు బతకడానికి తోచిన పనిలో ప్రావీణ్యం అందించాలి. వారి కాళ్లపై వారు నిలబడేలా సహకరించాలి. ఆ అమాయక బతుకులకు సమాజంలో గుర్తింపు వచ్చేలా ప్రభుత్వాలు కృషిచేయాలి.





### హెచ్. బి.కాలనీ డివిజన్‌లో

# ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు



**నాచారం జూలై 4(జనంసాక్షి):** అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకల సందర్భంగా మీర్పెట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధి లోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండా రపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు మహోన్నత వ్యక్తి అని, దేశానికి సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి అల్లూరి చేసిన పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, నిరుపేదలు, నిరక్షరాస్యులు, అమాయకులైన అనుచరులతో, అతి తక్కువ యుద్ధ వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న అల్లూరి సీతారామ రాజు 27సంవత్సరాల వయసులోనే 1924 మే 7వ తేదీన స్వాతంత్ర ఫలాల కోసం అంతిమ శ్వాస విడిచాడని గుర్తు చేశారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిషన్లకు కంటినిండా నిద్రలేకుండా గడగడ లాడించిన వ్యక్తి అల్లూరి అని గుర్తు చేశారు. మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటానికి ప్రతీకగా మా అన్న దివంగత మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి హయాంలో ఈ యొక్క విగ్రహ ఏర్పాటుకు పూర్తి తోడ్పాటు అందించి, స్థల కేటాయి ంపు విషయంలో ఆయన చేసిన కృషికి గర్వపడుతూ ఇకముందు కూడా రాజి రెడ్డి బాటలోని నడుస్తూ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం నా తరపున మీకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల నిర్వాహకుల సహకారంతో ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు నోటుబుక్కులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లేం బాలరాజు, చారి, మల్లేష్ గౌడ్, బాల నరసింహ, హరినాథ్ రెడ్డి, భూపాల్‌గౌడ్, గడియారం రామకృష్ణ, అమర్నాథరెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, పూస రమేష్, సలీముద్దిన్, దండెం నరేందర్, మధు వర్మ, డీవీఎస్ఎస్ఎన్ రాజు, జయారామరాజు, వాసురాజు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి ఘనంగా వేడుకలు

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్



**బోడుప్పల్ జూలై 4(జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షతన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు జరిగిన కార్యక్రమానికి రచ్చ కిషన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ , బాపిరాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడై స్ఫూర్తి నిచ్చిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని తెలిపారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, జి నాగరాజు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బికేయంయు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారు, , నర్సమ్మ, భారతి, మణెమ్మ, మేకల లక్ష్మి, సత్తమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎల్బీ స్టేడియంకు భారీగా తరలి

# వెళ్లిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ జూలై 4 (జనంసాక్షి):** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్న సందర్భంగా ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నుండి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలి వెళుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా నిర్వహించనున్న సమావేశంలో పలు కీలక నిర్ణ యాలను తీసుకొని ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్లో అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.



కాప్రా (జనంసాక్షి): తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం వారి నివాసంలో కుషాయిగూడ పారిశ్రామికవేత్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడ్చల్ నియోజక వర్గం పరిశీలకుడు గడ్డమిధి రాములు యాదవ్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హరిత ఇంజనీరింగ్ వాసిరెడ్డి శివ ప్రసాద్, ధరణి రాక్ డ్రిల్స్ పోలేపల్లి కొండలరావు, యన్ పి ఇంజనీరింగ్ చనుమోలు నాగభూషణం (యన్‌పిబోస్), హిందూస్తాన్ బోర్ వెల్స్ గుంటూరు శ్రీనివా సరావు, అశోక ఇంజనీరింగ్ మచ్చ అశోక్ గౌడ్, పకృతి శ్రీనివాస్ యాదవ్ (శేషుఅన్న), సర్వోమాక్స్ (బాలాజీశ్రీను) గరికపాటి శ్రీనివాసరావు , వీరవల్లి శేఖర్ , భువనగిరి శ్రీనివాసులు,ఉప్పల్ ఆడ హక్ కమిటి మెంబర్ నీరు కొండ సతీష్ బాబుటి యన్ఎస్ఎప్ మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్ , ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్ పాల్గొన్నారు.

### నిరుపేదల సొంతింటి కల

# నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



**బొంరాస్ పేట,జూలై 4(జనంసాక్షి):** నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంజిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పుమళ్ళ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప గౌడ్,కరోబార్‌సుభాన్,నాయకులు చిన్న నర్సింలు, పాల్గొన్నారు.

## వేణుగోపాల్ రెడ్డికి అభినందనల వెల్లువ



**ఇబ్రహీంపట్నం, జులై 3 (జనంసాక్షి):** 15వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన వెదిరే వేణుగోపాల్‌రెడ్డికి ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన ఈ కార్యక్ర మంలో భిక్షపతి, వేణుగోపాల్ రెడ్డి న్యాయ రంగంలోని అసాధారణ సేవలను, నిబద్ధతను, సమాజం పట్ల ఆయన చూపే సమర్పణ భావాన్ని కొనియాడారు. నిరుపేదలకు న్యాయం అందించి, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సేవలు అందించాలని భిక్షపతి ఈ సందర్భంగా కోరారు. వేణుగోపాల్ రెడ్డి నియామకం న్యాయ వ్యవస్థలో సమర్థవం తమైన సేవలకు, నీతి నిజాయితీలకు గొప్ప గుర్తింపుగా భావిస్తూ, ఆయన ఈ పదవిలో మరింత ఉన్నతంగా రాణిస్తారని భిక్షపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొట్టంల ఆంజనేయులు పాల్గొని,వేణుగోపాల్‌రెడ్డి నిరంతర సామాజిక సేవలను ప్రశంసించారు.

## ఓయూలో నిరుద్యోగ జేఏసీ నేత మోతిలాల్ అరెస్ట్



**ఓయూ జులై 04 (జనంసాక్షి):** ఓయూలో నిరుద్యోగ జేఏసీ నేత మోతిలాల్‌ను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఛలో సెక్రటేరియట్ కు పిలుపునిచ్చిన మోతిలాల్. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు.మోతిలాల్, మరికొంతమంది విద్యార్థులను ఓయూ పిఎస్‌కు తరలించారు. నిరుద్యోగ జేఏసీ ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఓయూలో విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ తరలించారు.లక్షల ఉద్యోగులకు నోటిఫి కేషన్ వెంటనే విడుదల చేయాలని నిరుద్యోగ జేఏసీ మోతిలాల్ డిమాండ్ చేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు

## నోటుపుస్తకాలు పంపిణీలి

- హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో



**మొయినాబాద్ జులై 04 (జనంసాక్షి):** మొయినాబాద్ మండల పరిధి లో ఉన్న అండ్డపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 7నోట్ బుక్స్ చొప్పున 27 మంది విద్యార్థులకు దాతలు .సుచిత్ర సహకారంతో 2025–26 విద్య సంవత్సరం గాను 10 చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకి నోటు పుస్తకాలు, వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు, ఎగ్జామ్ కిట్స్ విద్యా సామాగ్రిని దాతలు సహకారంతో సమకూరుస్తున్నాము ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు రేణుక , ఉపాధ్యాయులు సత్య నారాయణ,మహేశ్వరి, శంకర్, జ్యోతి, శోభ, సౌభాగ్యలు పాల్గొన్నారు.

## నా భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: శ్రీనివాస్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తన స్థలం ప్రక్కన ఉన్నతను ఏలాంటి పర్మిషన్ లేకుండా భవనం నిర్మించడంతోపాటు తన స్థలంలోని 80 గజాల స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అలియాబాద్‌కు చెందిన భానురి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 641 సర్వే నంబర్లో ప్రధాన హైవే రోడ్డుకు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలను చేపట్టడం అన్యాయం అన్నారు. అక్రమంగా నిర్మిస్తున్న దానిపై చర్యలు తీసుకోవా లని అలియాబాద్ గ్రామస్తుడు శ్రీనివాస్ రెడ్డి కోరారు. అలియాబాద్ మున్సిపల్ లాల్గడి మలక్పేట గ్రామ పరిధిలోని 641 – సర్వే నెంబర్లో నిర్మిస్తున్న భవనం అనుమతులు ఉన్నాయా లేవా అనుమతులు ఉన్నట్లైతే రోడ్డుకు, పక్కన స్థలాలకి సెట్ బ్యాక్ ఏమైనా ఉన్నాయా అంటు వినతి పత్రంలో మున్సిపల్ అధికారులను కోరారు. రోడ్డుకు నిర్మాణ–స్థలానికి మద్యలో తనకు చెందిన సుమారు 80 గజాల మేర స్థలం తనది ఉన్నదని ఆ స్థలాన్ని కాపాడి సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను అడ్డుకోని కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలని కోరారు.

## దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోతున్న కుటుంబాలకు ఇండ్ల స్థలాలు



**కొడంగల్, జూలై 04 (జనంసాక్షి):** దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోతున్న కుటుంబాలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కొడంగల్ వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇల్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబాలకు కేటాయించిన స్థలమును రోడ్డు లేవల్ కు భూమిని చదును చేసి సౌకర్యవంతమైన రోడ్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయకుమార్ పాల్గొన్నారు.

## జాతీయ రక్షణ నిధికి ఆర్బీఓఎల్ నుంచి రూ. 3లక్షల విరాళం

- ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**తాండూరు జులై 4(జనంసాక్షి):** జాతీయ రక్షణ నిధికి ఆర్బీఓఎల్ నుంచి రూ. 3లక్షల విరాళం అందజేయడం జరిగిందని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్య ని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో ని యాలాల మండలం జక్కెపల్లి సమీపంలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ జాతీయ రక్షణ నిధి(నేషనల్‌డిఫెన్స్)కి తమ వంతు చేయూతను అందించారు . పెహెల్గాం ఉగ్రదాడి తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఆర్బీఎల్ సంస్థ తరుపున జాతీయ రక్షణ నిధికి విరాళం అందిస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత మే నెలలో రూ. 2లక్షల విరాళం అందజేశారు. తాజాగా ఆర్బీఓఎల్ సంస్థ తరుపున జాతీయ రక్షణ నిధికి రూ. 3లక్షల విరాళం ప్రకటించి భారత సైనిక సంక్షేమానికి చేయూతను అందించారు. ఆర్బీఓఎల్ కర్మాగారం ఆధాయంలో ప్రతి నెల రూ. 2లక్షలు అందిస్తామని సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు తమ కర్తవ్యాన్ని నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కుత్బుల్లాపూర్ లో పార్టీలకతీతంగా

# వంగవీటి మోహనరంగ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ జులై 4 (జనంసాక్షి) :** స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్‌లో పార్టీలకతీతంగా వేడుకలను నిర్వహించారు. జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి... వంగవీటి మోహనరంగ జయంతి వేడుకలను పురస్కరించుకుని గాజులరామారంలోని శ్రీకృష్ణ దేవరాయ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనరంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రావుల శేషగిరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఉమ్మడి రాష్ట్రంలో మోహనరంగా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆంజనేయులు, రవికాంత్, రాంబాబు, రామకృష్ణ, రవికుమార్, నాగబాబు, నారాయణ, దుర్గ, ఆనంద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

**జయంతి వేడుకల్లో పాల్గొన్న షంబిపూర్ కృష్ణ....**

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో వంగవీటి మోహన రంగా జయంతి వేడుకల్లో బి.ఆర్.ఎస్ నాయకులు కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనరంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం రంగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు పృద్వి, బోనం నాయుడు, మల్లేశ్వరరావు, సుధాకర్, జయరాం, నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార (ఆర్‌టిఐ) కమిషనర్ అయోధ్య రెడ్డికి జర్నలిస్టుల అభినందనలు

- ఘనంగా సత్కరించిన టియుడబ్ల్యూ జెబి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ యూనియన్ ప్రతినిధులు



**కాప్రా, జూలై 4 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్‌గా నియమితులైన యాదాద్రి జిల్లా వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యుజే) హెచ్ 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం కాప్రాలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుల బృందం అయోధ్య రెడ్డితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా గతంలో ఉప్పల్ మేడిపల్లి మండలాలకు సంబంధించిన జర్నలిస్టులకు కాచవాని సింగారంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఈ విషయంలో జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూడాలంటూ అయోధ్య రెడ్డిని జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల గ్రామంలో సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి గత మూడు దశాబ్దాలుగా ఉత్తమ జర్నలిస్టుగా రాణించడమే కాకుండా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఆర్వో గా ప్రభుత్వానికి మీడియా వారధిగా అత్యుత్తమ సేవలు అందించి ఎంతో ప్రశంసలు పొంది తెలంగాణ రాష్ట్ర (ఆర్.టి.ఐ) సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జెబి .143 మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాల్ రాజు గౌడ్ , మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విల్సన్, గడ్డమీది గిరి గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్, యూనియన్ ప్రతినిధులు నరేష్, శ్రీనివాస్, కృష్ణ, కుమార్, కృష్ణ యాదవ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిసాల సోమయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణంచారి, రఘు, షామిర్ పేట్ ప్రెస్ క్లబ్ నాయకులు పాషికంటి హరిబాబు నేత, రాము, ఎండి మజీద్ కలిసిన వారిలో ఉన్నారు.



**కాప్రా (జనంసాక్షి):** నాగారం మున్సిపాలిటీలో, నేతాజీ నగర్ కాలనీ నూతనంగా నిర్మించిన శ్రీ వారాహి అమ్మవారి ఆలయం గుప్త నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ,నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి గారు, మేడ్చల్ కంటె స్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు హాజరై , అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బైరెడ్డి మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల,జూలై 04 (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరిడి తెలంగాణ ప్రజల స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శమన్నారు. కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని ప్రశంసించారు. తెలంగాణ హక్కుల సాధనకు కొమురయ్య వేగు చుక్క అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవె ళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, సొసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూధన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జే లక్ష్మా రెడ్డి, కురుమ సంఘం నాయకులు, దండు సత్యనారాయణ, ఆయా పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకోం.. రోడ్డు వెడల్పులో

# నష్టపోతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

- మాజీ జెడ్పిటిసి మధుకర్

**మర్పల్లి జూలై 04 (జనంసాక్షి):** అభివృద్ధి మేము అడ్డుకోం .. కానీ రోడ్డు వెడల్పులో నష్టపోతున్నకి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇవ్వాలని మాజీ జడ్పిటిసి మధుకర్ అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మండల తహసిల్దార్ పురుషోత్తంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులను ఎటు 50 ఫీట్లుగా తీసుకుంటున్న అధికారులు, 50 ఫీట్లు తీసుకోవడంతో నివాస గృహాలు, వాణిజ్య దుకాణాలు 10 నుంచి 15 ఫీట్ల వరకు నష్టపోతున్నారని అన్నాడు. నష్టపోతున్న వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వాలని, లేనియెడల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లకు కేటాయించి, 200 గజాల ఇంటి స్థలమును ఇవ్వాలన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ పైన తమపై కొందరు నాయకులు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని, ఎటు



50 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయాలని తామే ప్రతిపాదించామని తప్పుడు ఆరోపణలని అన్నారు. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో 50 మంది డబ్బాలను వేసుకొని వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బలవంతంగా వారిని ఖాళీ చేయించి వారి బతుకులను రోడ్డుపాలు చేసిందన్నారు. అధికారులు ఇష్టానుసారంగా అనుమతులను ఇవ్వద్దని, ముందస్తు సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నష్టపోతున్న బాధితులు మాట్లాడుతూ మేము గత 30 నుంచి 35 సంవత్సరాలాలు నుండి అన్ని అనుమతులను పొంది నిర్మించుకున్నామని, ఇలా సడన్



వచ్చి రోడ్డు మధ్యలో నుండి 50 ఫీట్లకు కట్టుకోవాలని చెప్తే మేము ఎక్కడికి వెళ్లాలని, మరికొందరు వ్యవసాయ భూములను అమ్ముకొని నిర్మించుకున్నామని, ఇలా వ్యాపారం పైనే ఆధారపడి జీవిస్తున్న మరికొందరు రోడ్డు వెడల్పు షాపును కోల్పోతున్నామని అనారోగ్యం పాడిన పడ్డారని వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి కుదిరితే ఎటు 35 నుంచి 40 ఫీట్లకు చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సోయల్ షరీఫ్, గఫార్, గౌస్, రమేష్ మిత్ర, మర్పల్లి మాజీ ఉప సర్పంచ్ రాజు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

- జులై 07న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

**తలకొండపల్లి జూలై 04(జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఈనెల సోమవారం 7న సోమవారం ఎగురవేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభలను మాదిగ ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల్ని ఆహ్వానించి పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల పెద్దల్ని వివిధ రాజకీయ ప్రముఖుల్ని ప్రజాప్రతిని మన సభలకు ఆహ్వానించి సన్మానించాలన్నారు. ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం



కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, రాష్ట్ర నాయకులు రామచంద్రం మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, అబ్బు రమేష్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ముదిగొండ జంగయ్యమాదిగ, పరశురాములు మాదిగ, అశోక్ మాదిగ, పరంజ్యోతి మాదిగ, రమేష్ మాదిగ ,ప్రభాకర్ మాదిగ, బొందయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ పాల్గొన్నారు.

## రాంచంద్రరావు నేతృత్వంలో గోల్కొండ పైన కాషాయపు జెండా ఎగురేస్తాం

- బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు .రమేశ్ కుమార్



**తాండూరు జులై 4(జనంసాక్షి):** రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావును తాండూర్ నేతలునూతనంగా ఎన్నుకోబడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచంద్రం రావుని శుక్రవారం తాండూర్ బీజేపీ నేతలు తార్నాకలోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. రమేశ్ కుమార్‌తొ పాటు శాంత కుమార్, కృష్ణ ముదిరాజ్, అంతారంలలిత, బంటారాం భద్రశ్వర్, నాగారం మల్లేశం, వీరేశం, జగన్ ముదిరాజ్, దోమ కృష్ణ, మల్లికార్జున్ కలిసారు.

# సమర భేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**రాజేంద్రనగర్, జూలై4(జనంసాక్షి):** శుక్రవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ కార్యక్రమం కు మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్ధోలు శ్రీరాములు, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి
- ఎల్బీ స్టేడియానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి జూలై 04(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాలు అందుతున్నాయని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమానికి శుక్రవారం మధ్యాహ్నం బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందుతుందన్నారు. త్వరలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు రమేష్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి, డేవిడ్, అజీజ్, పెరుమండ్ల రమేష్, రాజేందర్ నాయక్, పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** హరితహారంలో భాగంగా శుక్రవారంరోజు ఉప్పరిపల్లి వార్డులోని ఎక్సలెన్సియా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంకుంట మున్సి పల్ కమీషనర్ జ్యోతితో పాటు శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్‌లు విచ్చేసి విద్యా ర్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కమలాకర్, నాయకులు కట్టెల రవీందర్, ఎక్సలెన్సియా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతికి శుభాకాంక్షలు తెల్పిన రాజు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపల్ నూతన కమిషనర్ జ్యోతి ను తుంకుంట 5వార్డు మాజీ కౌన్సిలర్ బొల్లె బోయిన రాజు యాదవ్ కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేల ఉన్నతంగా చదవాలి

- ఎంఈఓ పాండురంగారెడ్డి
- గున్గల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డైరీలు పంపిణీ




**యాచారం, జులై 4 (జనంసాక్షి):** మండల పరిధిలోని గున్గల్ జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ తోటి రెడ్డి నర్సిరెడ్డి దంపతులు విద్యార్థులకు పాఠశాల డైరీలో పంపిణీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేలా ఉన్నతంగా చదవాలని కోరారు. చిన్ననాటి నుంచి ఉత్తమ లక్ష్యాలు ఎంచుకోవడం వల్ల పెద్దయ్యాక వాటిని నిజం చేసుకునే దిశగా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుల్లో రాణించడంతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని హెచ్ ఎం అన్నారు. కార్యక్రమంలో టీచర్లు జగన్మోహన్ రెడ్డి ఇతర టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



నాగారం (జనంసాక్షి) : ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సభకు శుక్రవారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని సన్మానించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జులై 04 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్ రావుని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డివిజన్ భాజపా శ్రేణు లతో వారిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, ఎస్ సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గోవింద చారి, ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు జనార్దన్, మధు, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబితాఇంద్రా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన విద్యాసాగర్



**చేవెళ్ల,జూలై 04 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ పాలనపై విసుగు చెంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ గ్రామ వార్డు అధ్యక్షులు విద్యాసాగర్ మాజీ మంత్రి సంబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలను కోరారు. ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ తిరిగి బీఆర్ఎస్ వైపు చుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్, వాడు సభ్యులు మల్లేష్, నాయకులు నర్సింలు, యువ నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

## పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

- దేవనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు
- దేవనూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**తాండూరు జులై 4(జనంసాక్షి):** పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని దేవనూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండలం దేవునూర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా దేవనూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని పేద ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనూర్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు , ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### ఎల్బి స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి

## బయలుదేరిన నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులులి

- మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంలి
- నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డిలి

**మోమిన్ పేట జులై 4(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గల నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖాముఖి సదస్సుకు మండల పరిధిలోని నాయకులం పెద్ద ఎత్తున తరలి వెళ్లామని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఖర్గే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ ఫామేన భీమ్ భరత్ నాయకత్వంలో, నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడానికి ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు,



అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరుస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో నవాబ్ పెట్ మండలం నుండి సుమారు 500 పైగా ఖర్గే సమావేశానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నవాబు పేట్ మండల ఉపాధ్యక్షుడు మీనెపల్లి శివప్రసాద్,మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, గణపురం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ అభివృద్ధి కి మరో ముందడుగు గా భూగర్భ డ్రైయినేజీ

– కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, జులై 04 (జనంసాక్షి):** ఖైరతాబాద్, జలమండలి ప్రధాన కార్యాలయంలో హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బి, ఎండి అశోక్ రెడ్డి ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. మన్సూరాబాద్ డివిజన్ లోని వివిధ కాలనీ లలో ప్రజలు భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్లు లేక ఎదుర్కొంటున్న సమస్యలను, భూగర్భ డ్రైయినేజీ పునరుద్ధరణ పనుల విషయాలను వివరించి స్థానికం గా కావలసిన భూగర్భ డ్రైయినేజీ పనుల మౌలిక వసతులను మంజూరు చేయించారు. నూతన భూగర్భ డ్రైయినేజీ పనులు, పునరుద్ధరణ పనులు మంజూ



రు అయిన కాలనీలు వివేకానంద నగర్ కాలనీ, సిఎస్ఆర్ కాలనీ, సిఆర్ఎన్ క్రేవ్, రాజరాజేశ్వరి కాలనీ, గాయత్రి నగర్, బ్యాంక్ కాలనీ, శ్రీకృష్ణ హిల్స్ కాలనీ, పద్మావతి నగర్ మొదలగు కాలనీలు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కాలనీలలో తక్కువ సమయం లో మౌలిక వసతులను పూర్తిచేసే లక్ష్యంతో, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నానని వారు అన్నారు. వసతుల విషయాలను హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్ బి,ఎండి అశోక్‌రెడ్డికి వివరించగా వారు సానుకూలంగా స్పందిస్తూ భూగర్భ డ్రైయినేజీ పనులను మంజూరు చేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డ్రైయినేజ్ వ్యవస్థ పొంగకుండా, కుంగకుండా ప్రత్యేకమైన పటిష్ట చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు, చిన్న చెరువు లోకి మురుగు నీరు రాకుండా వర్షపునీరు చేరే విధంగా నిర్దిష్టమైన ప్రణాళికలు చేయాలని త్వరలో మన్సూరాబాద్ డివిజన్‌ను అశోక్ రెడ్డి ని సందర్శించాలని కోరగా, వారు వస్తానని హామీ ఇచ్చారు.

## దొడ్డి కొమరయ్య చరిత్రను ఆదర్శంగా తీసుకొని పాఠ్యపుస్తకాలలో చేర్చాలి

- ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి
- పట్టణ వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు

**తాండూరు జులై 4(జనంసాక్షి):** దొడ్డి కొమరయ్య చరిత్రను ఆదర్శంగా తీసుకొని పాఠ్యపుస్తకా లలో చేర్చాలని పట్టణ వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ రైతు పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమర య్య వర్ధంతి



సందర్భంగా తాం డూర్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులునా గారం జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా ఘననివా ళులు అర్పించారు. మండలాల,పట్టణ కురుమ సంఘం పెద్దలు, సోదరులు , బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్, తాండూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, బార్ అసోసియేషన్ సభ్యులు మరియు తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం సభ్యులు, పలు కుల సంఘాల సభ్యులు, మరియు బీసీ సంఘం మహిళలు, యువజన విభాగం సభ్యులు,పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి సందర్భంగా శుక్రవారం తాండూర్ పట్టణంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వారికి నివా ళులు అర్పిస్తూ..భూమికోసం గుత్తి కోసం బడుగు బలహీన వర్గాల వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన దొడ్డి కొమర య్య చరిత్రను ఆదర్శంగా తీసు కొని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను ,వేడుకల ను బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ పండగల నిర్వహించాలని తెలిపారు.

## వారాహి అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్, సీఐ



**కుత్బుల్లాపూర్ జులై 4 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగదిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూం నగర్ సీసాల బస్తీలో వారాహి అమ్మవార్ల ఉత్సవాల చివరి రోజు డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, ఆలయ అర్చకులకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, సత్తిరెడ్డి, మైలారం రాజు, సాయిలు, రాజేష్ పాల్గొన్నారు.